بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 08.11.2024 (Telugu)**

## తహ్‌రీకె జదీద్ 90వ సం॥లో జమాఅత్ సభ్యులు సమర్పించిన త్యాగాల ప్రస్తావన

## 91వ వార్షిక ఆరంభ ప్రకటన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.11. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్ బఖరహ్ అధ్యాయపు 275వ సూక్తిని పఠించి దాని అనువాదమిట్లు వినిపించారు. 'తమ సంపదను రాత్రియందును, దినము యందును, రహస్యముగానో, బహిరంగముగానో (అల్లాహ్ మార్గము నందు) వినియోగిస్తున్న వారిని ప్రభువు బహుకరించును. అట్టి వారికి భయము వుండదు. దుఃఖమూ వుండదు.' అనంతరం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారం అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తఆలా ఈ ఆదేశాలను అనుసరిస్తు ధన త్యాగాలలో ఎంతో ఉత్సాహంతో తమను తాము ప్రవేశపెట్టుతుంది. జమాఅత్‌లో వివిధ చందాలున్నాయి. అనివార్య చందాలున్నాయి. అనగా చందా ఆమ్, చందా వసియ్యత్ మొదలగునవి. ఇలాగే తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ పథకాలున్నాయి. ఎక్కడ అవసరమొచ్చినా అహ్మదియ్య జమాఅత్ సభ్యులు వినమ్రత, విశ్వసనీయతతో ముందడుగు వేస్తూ ధన త్యాగాలలో భాగస్వాములైతున్నారు. రహస్యంగాను, బహిరంగంగాను త్యాగం చేస్తున్నారు. తమకు ఆర్థిక ఇబ్బందులు ఎదురైతాయనే ఆందోళనకు వారు గురి కావడం లేదు.

అహ్మదియ్య జమాఅత్‌లో తక్కువ లేదా మోస్తారు ఆదాయం పొందుతున్నవారే ఎక్కువ ప్రజలున్నారు. కాని అసాధారణ త్యాగాలు చేసేవారు కూడ ఉన్నారు. మా ఆదాయం తక్కువున్నది, ఎక్కడి నుండి ఇవ్వాలని జమాఅత్ ఇన్ని పిలుపులను ఇచ్చిందనే విషయాన్ని ఎప్పుడు వ్యక్తపరచలేదు. వాస్తవానికి ఒక నూతన ఉత్సాహం, భావంతో ఈ త్యాగాలను సమర్పిస్తున్నారు. నాకు తెలిసిన ప్రకారం కొంత మంది చాలా పెద్ద త్యాగం చేసి కూడ లేక తమ కడుపు మాడ్చుకొని, తమ ఆహారం తగ్గించి, తమ పిల్లల ఖర్చులను తగ్గించి ఈ త్యాగాలు చేస్తున్నారని చెప్పవలెను. మేము ఇన్ని త్యాగాలు చేస్తున్నాము, మాపై ఇంత భారం ఎందుకు వేయబడుతుంది? మాకు కూడ ఫలానా పని కొరకు డబ్బు అవసరమున్నదని వారెన్నడు మాట్లాడలేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు తహ్‌రీకె జదీద్ జారీ చేసినప్పుడు వారు (రజి) సాదా జీవితంనకు పిలుపునిచ్చారు. వారు (రజి) ఇట్లు ఉపదేశించిరి. సాదా జీవితంను గడిపి డబ్బులను ప్రోగు చేసుకోండి, దాని ప్రకారమే ఖర్చు చేయండి. దీని ఫలితంగా కొందరు స్వయంగా

సాదా జీవితం గడుపుతారు కాని పెద్ద పెద్ద నగదులు చందాలో చెల్లిస్తారు. వారి బాహ్య స్థితిని చూసినచో వారింత పెద్ద నగదు చెల్లించే విధంగా కనిపించరు. కాని వేలాది డాలర్లు లేదా వేలాది పౌండ్లు లేదా యూరోలను త్యాగం చేస్తుంటారు. ఈ బాహ్య ప్రపంచంలో ఈ దేశాలలో ఉంటూ ఇంత త్యాగం చేయడం చాలా కష్టం. పేద దేశాలు అనగా పాకిస్తాన్, భారత్ లేదా ఆఫ్రీకా దేశాలున్నాయి. అక్కడ అహ్మదీయుల ఆదాయ వనరులు చాలా తక్కువున్నాయి. చాలా కష్టంగా ప్రజలు పూట గడుపుతున్నారు. అయినను త్యాగాలు సమర్పింస్తుటారు. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు రహస్యగాను బహిరంగంగాను ఖర్చు చేస్తుంటారు. వీరే నిజమైన విశ్వాసులు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారు. ఎప్పుడు ఏదైనా పిలుపు ఇవ్వబడినప్పుడు లేదా తహ్రీకె జదీద్ లేదా వఖ్ఫె జదీద్ ప్రకటించబడినప్పుడు కొందరు అప్పు తీసుకొని కూడ చందా చెల్లిస్తారు. అప్పు తీసుకొని చెల్లించుట తప్పనిసరి కాదు. వారికెలాంటి భయం లేదు, అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేస్తున్నారని, అల్లాహ్ తఆలా స్వయంగా తమ అవసరాలను తీర్చుతాడని వారు భావిస్తారు.

కావున పెద్ద పెద్ద త్యాగం చేసేవారిని అల్లాహ్ తఆలా అహ్మదియ్య జమాఅత్‌నకు ప్రసాదించాడు. ఇతరుల వలె ఐదు పది రూపాయలు చెల్లించి వంద సార్లు మస్జిద్‌లో ప్రకటన చేయించరు. ఇటువంటి చాలా సంఘటనలు నా దృష్టికి వస్తుంటాయి. ప్రజలు అహమహమికతో త్యాగాలు చేయుటకు తమను తాము ప్రవేశపెట్టుతారు. ఇందులో ఆఫ్రీకా దేశాలు కూడ ఉన్నాయి, ఐరోపా దేశాలు కూడ ఉన్నాయి, ఆసియా దేశాలు కూడ ఉన్నాయి. పేదలు చాలా పెద్ద పెద్ద త్యాగం చేసి చందాలిస్తుంటారు, వారి త్యాగాలు బాహ్య రూపంలో నగదుపరంగా తక్కువుంటాయి. నగదు పరంగా తక్కువున్నా భారం పరంగా అల్లాహ్ తఆలా దృష్టిలో పెద్ద పెద్ద త్యాగాలే. ఇటువంటి స్ఫూర్తి పేద ప్రజల దేశాలలోని ధన త్యాగాలు చేసేవారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందడంతో పాటు అల్లాహ్ తఆలా వారిని అన్ని రకాల భయం నుండి రక్షిస్తు వారి అవసరాలను తీర్చుతాడు.

ఉదాహరణకు జర్మనీ జమాఅత్ రుడ్‌గావ్ సదర్ ఇట్లు వ్రాశారు. కొందరు జీవిత సమర్పితులు తమ ఒక నెల అలౌన్స్ జమాఅత్‌కు సమర్పిస్తున్నట్లు ప్రకటన చేశారు. తద్వారా ఇతచ సభ్యులను పెద్ద త్యాగాలు చేయుటకు ప్రోత్సహించెను. ఒకరు ఇదే పిలుపులో పెద్ద నగదు చందాలో ఇచ్చెను. వచ్చే సంవత్సరం తన వాగ్దానాన్ని రెట్టింపు చేసెను. ఈ త్యాగ స్ఫూర్తి వారి జీవితంలో సాదాతనం, ఉన్నంత లో సరిదిద్దుకొను తత్వం నింపినది. తుదకు సాదా దుస్తులు, సాదా జీవితంను అలవర్చుకున్నారు. ఆర్థిక కార్యదర్శి ఇట్లు వ్రాశారు. వారి బాహ్య జీవిత స్థితిని చూసినచో ఇంతటి పెద్ద త్యాగం చేయగలరని అంచనా వేయలేము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంఘటనతో ఒక పాత విషయం నాకు గుర్తుకొచ్చింది. కరాచీలో మన పెద్ద మిత్రులు షేఖ్ మజీద్ గారుండేవారు. వారు చాలా చాలా పెద్ద పెద్ద ధన త్యాగాలు చేసేవారు. తమ ఇంటి ఖర్చుల కొరకు నగదు పెట్టుకొని మిగతా నగద మొత్తం పిలుపులలో అహమహ మికతో చెల్లించేవారు. వారిట్లు చెప్పేవారు. నేను చేసే వ్యాపారాలే జమాఅత్ కొరకు చేస్తాను.

ఖాదియాన్ వకీలుల్ మాల్ ఇట్లు వ్రాశారు. కేరళకు చెందిన ఒక వ్యక్తి ఇట్లు తెలిపిరి. నేను

చాలా కఠిన పరిస్థితిలో ఉండగా నాకు పని దొరికేది కాదు. విధిలేక బట్టల వ్యాపారం మొదలు పెడతానని నేను భావించాను. ఫుట్‌పాత్ (పాదచారుల చోట) ఒక బల్ల పెట్టుకొని పని మొదలు పెట్టాను. కాని క్రమం తప్పకుండా చందా చెల్లించడం ప్రారంభించాను. వచ్చే ఆదాయంలో అల్లాహ్ తఆలా కృపానుసారం చాలా శుభం కలిగేది. వారింకా ఇట్లు చెప్పారు. ఇప్పుడు నేను పెద్ద పెద్ద నగదులను చెల్లిస్తున్నాను. రెండు మూడ సంవత్సరాలలోనే వ్యాపారం కూడ చాలా విస్తృతమైనది. ఇంకా వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా కొరకు నేను చేసిన త్యాగం వలన, చందా క్రమం తప్పకుండా చెల్లించినందున నా వ్యాపారంలో శుభం కలిగింది. పరిస్థితుల వలన ఇతర ప్రజలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కాని నాకు మాత్రం లాభమే కలిగింది. ఇప్పుడు వారికి పెద్ద పెద్ద దుకాణాలు ఉన్నాయి. ఒకప్పుడు ఫుట్‌పాత్ మీద ఒక బల్ల పెట్టుకొనేవారు. కానిప్పుడు దుకాణాలున్నాయి, షో రూమ్ కూడ ఉంది. అల్లాహ్ తఆలా కృపానుసారం ఇప్పుడు వారు లక్షలాది రూపాయలు చందా చెల్లిస్తున్నారు. ఈ సంవత్సరం వారు తహ్రీకె జదీద్‌లో కూడ 10 లక్షల రూ॥లు చెల్లించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇది పేద దేశాల వరకే పరిమితం కాదు. గట్టి విశ్వాసమున్న ప్రజలు ప్రతి చోట ఇలాంటి దృశ్యాలు చూస్తున్నారు. సదుద్దేశంతో అల్లాహ్ తఆలా కొరకు త్యాగాలు చేయదలచిన వారు దృశ్యాలు తిలకిస్తారు. అమెరికా నివాసులైనను లేదా పేద దేశాల ప్రజలైనను వారి విశ్వాసాలను దృఢపరచుటకు అల్లాహ్ తఆలా వారికీ దృశ్యాలను చూపిస్తున్నాడు, వారి విశ్వాసాలను దృఢపరుస్తున్నాడు. ప్రజల విశ్వాసంను దృఢపరచుటకు అల్లాహ్ తఆలా చూపిస్తున్న ఇలాంటి లెక్కలేనన్ని సంఘటనలున్నాయి. వీటి గురించి ఇతరులకు తెలిసినప్పుడు వారిలో కూడ త్యాగ స్ఫూర్తి ఏర్పడుతుంది.

అనంతరం హుజూరె అన్వర్ గత వార్షిక వివరాలను ప్రస్తావించి, తహ్రీకె జదీద్ నూతన సంవత్సరంను ప్రకటించారు. తహ్రీకె జదీద్ 90వ వార్షిక వివరాలు, గణంకాలను తెలుపుతు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారం జమాఅత్ 17.98 మిలియన్ పౌండ్ల త్యాగం సమర్పించు అనుగ్రహం పొందారు. అల్‌హందులిల్లాహ్. ఇది గత సంవత్సరం కంటే ఏడు లక్షల 79 వేల పౌండ్లు అధికం. మొత్తమ్మీద వసూలు పరంగా మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. జర్మనీ, ఇంగ్లాండ్, అమెరికా, కెనడా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, భారత్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని మరొక జమాఅత్, ఘానా.

తలసరి చెల్లింపు పరంగా: అమెరికా, స్విట్జర్‌ల్యాండ్, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా.

ప్రస్తావించదగ్గ ఇతర జమాఅత్‌లు ఇట్లు గలవు. బంగ్లాదేశ్, నైజేరియా, హాలేండ్, ఆస్ట్రియా, ఫ్రాన్స్, స్విట్జర్‌ల్యాండ్, ఐర్‌ల్యాండ్, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్. ఈ సందర్భంగా హుజూరె అన్వర్ బంగ్లాదేశ్ జమాఅత్ కొరకు దుఆ చేయాలని పిలుపునిచ్చారు.

తహరీకె జదీద్‌లో పాల్గొనువారి పూర్తి సంఖ్య 16 లక్షల 80 వేలు. మొత్తమ్మీద త్యాగధనుల సంఖ్య గత సంవత్సరం కంటే 50 వేలు అధికం. చందా పెంచిన వారిలో ప్రస్తావించదగ్గ దేశాలు. నైజేరియా, కాంగో బ్రాజీల్, నైజేరియా, గేంబియా, కాంగో కన్షాసా, కేమరూన్, గనీ కనాకరీ, గనీ బసావ్, యుంగాడా, సీరాలియోన్.

ఇండియాలోని పది రాష్ట్రాలు: కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, కర్నాటక్, జమ్ము మరియు కశ్మీర్, పంజాబ్, బంగాల్, మాహారాష్ట్ర మరియు ఢిల్లీ. ఇండియాలోని మొదటి పది జమాఅత్‌లు: హైద్రాబాద్, ఖాదియాన్, కాలీకట్, కోయంబత్తూర్, మన్జేరీ, మేళపాలయమ్, బెంగళూరు, కలకత్తా, కేరంగ్, కరులాయి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పంక్తులను ప్రవేశపెట్టిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం అభిలాష మేరకు మనం త్యాగాలలో ముందడుగు వేయుదుము గాక! ధన త్యాగాలలో కూడ, తమ ఆధ్యాత్మిక స్థితులను కూడ మెరుగుపరచు కొనువారమగుదుము గాక, తమ సంబంధంను పెంచుకొనువారమగుదుము గాక! ధన త్యాగాలలోనే కాక ఒక నిజమైన ముస్లిం ఆదర్శమైన తమ ఆచరణత్మాక ఆదర్శంను ప్రవేశపెట్టుదుము గాక! ఇలా జరిగినప్పుడు మన జమాఅత్ ప్రగతిని కూడ చూడగలం. గతం కంటే ఎక్కువ సఫలములను చూడగలం. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా అనుగ్రహాలను చూడగలం, శత్రువులు విఫలమగుతున్నట్లు చూడగలం. ఆ రోజులను తిలకించుట అల్లాహ్ తఆలా ఆ రోజులను త్వరగా తెచ్చుగాక! హుజూరె అన్వర్ ఇట్లనిరి. ధన త్యాగాలు చేసిన వారికి అల్లాహ్ ప్రతిఫలం ప్రసాదించుగాక! వారి ధనము, కుటుంబాలలో అనుగ్రహం కల్పించుగాక! భవిష్యత్తులో వారు ఉత్తమోత్తమ జీవితాలను గడుపుదురు గాక! తమ సంతానం, తమ పిల్లల ద్వారా మనశ్శాంతి పొందుదురుగాక! వారు స్వయంగాను దైవ సామీప్యంలో అభివృద్ధి చెందుతురు గాక! అల్లాహ్ తఆలా ఇలాగే చేయుగాక! ఆమీన్

---

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*